నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 05, జనవరి 2024 పేజీలు: 04



# సేవా స్ఫూర్తిని కొనసాగించాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝూన్సీ రెడ్డి
- ఘనంగా రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-జనవరి 04:

ప్రతి ఒక్కరూ సేవాస్ఫూర్తిని కొనసాగించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశ స్విని ఝూన్సీ రెడ్డి అన్నారు.అమెరికాలో ప్రముఖ వైద్య నిపుణులు, కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూనం శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో భారీ కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి మిగతా 2లో..







# ఉదారత చాటుకున్న ఝూన్సీరాజేందర్ రెడ్డి

**బస్టాండ్‌లో మౌలిక సదుపాయాలు కల్పనకు రూ.లక్ష విరాళం అందజేత**

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-జనవరి 04:

మండల పరిధిలోని చర్లపాలెం గ్రామానికి చెందిన అమెరికాలో నివాసం ఉంటున్న ఎన్నారై ప్రముఖ డాక్టర్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ డిపో మేనేజర్ వి.పద్మావతి ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి హనుమాండ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి ప్రయాణికుల మధ్య, అభిమానుల మధ్య సంబరాలు జరుపుకున్నారు. అనంతరం డిపో మేనేజర్ వి.పద్మావతి వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లో ఉన్న సీసీ కెమెరాలు మరియు నీటి సమస్యలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా శనివారం వారు సానుకూలంగా స్పందించి అందుకుగాను వారి మామయ్య డాక్టర్ రాజేందర్ రెడ్డి మిగతా 2లో..

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం



- మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, (నీటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 4:

అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీ రెండో వార్డులో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నంత బాలుర పాఠశాలను సందర్శించిన అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాఠశాలలో ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు విద్యార్థులకు కావలసినటువంటి అన్ని రకాల వసతుల్లో కల్పించడమే ప్రజా ప్రభుత్వము లక్ష్మణ్ అన్నారు. విద్యార్థులకు ఎటువంటి తాగునీటి సమస్య లేకుండా ఉండేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగినది. అనంతరం పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకై నాణ్యమైన పరిశుభ్రమైన వాతావరణం లో భోజనం ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయులకు తెలియజేయడమే జరిగినది మిగతా 2లో..







# సేవా స్ఫూర్తిని కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి..)

పేమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టినరోజు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమని, సేవా కార్యక్రమాలు నిర్వహించి పుట్టినరోజు ప్రత్యేకత చాటుకోవాలన్నారు. ఎన్నేళ్లు బతికామన్నది ముఖ్యం కాదని, ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం మానవత్వం, దైవత్వమని తెలిపారు. అన్న దానం సాటి మనిషి కడుపు నింపుతుందని, మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన శ్రావణ్ కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, ఝాన్సీ రాజేందర్రెడ్డి కూతురు అల్లుడు స్వప్న మాన్, అమిత్ మాన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్



చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కౌన్సిలర్లు నర్మాటి గజానంద్,కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, మెరుగు మల్లేశ ఓం గౌడ్, నరేందర్ రెడ్డి, ధరావత్ సోమన్న, నర్సయ్య, ధర్మారపు మహేందర్, ప్రసాద్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,వెన్నెం సోమిరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాయపల్లి రాజు, తండా రవి, మనోహర్, రాజేష్ యాదవ్,పెద్ది ప్రవీణ్ గౌడ్, చంటి, గిరిధర్, రాంబాబు, మహేందర్, అన్వేష్, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉధారత చాటుకున్న ఝాన్సీరాజేందర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

జన్మదిన సందర్భంగా వీటి పరిష్కారం కోసం లక్ష రూపాయల విరాళాన్ని అంద జేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖ ర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్య నాయక్, గంజి ప్రసాద్ రెడ్డి, గంజి విజయ పాల్ రెడ్డి, రజిత రెడ్డి, ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు, నాయకులు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్‌లపై కేసు నమోదు!

## • నకిలీ ధ్రువ పత్రాలతో భూమి తారుమారు

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)–జనవరి 4:**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజక వర్గంలోని అమ్రాబాద్ మండలంలో సర్వే నంబర్, 900, నందు1.10గుంటల భూమి బదలాయింపు విషయంలో పలకపల్లి అలీ మరియు గతంలో ఇక్కడ తహసిల్దార్లుగా పని చేసిన కృష్ణయ్య, పౌల్‌లపై ఐపిసి (420,199) సెక్షన్ల కింద క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు న్యాయవాది, జి.ప్రశాంత్ కుమార్, ఒకప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే ఈభూమి మాలె.శంకరయ్య తండ్రి ఎల్లయ్య అమ్రాబాద్ అను వ్యక్తికి వారసత్వంగా వస్తున్న భూమి ఈ భూమిని ఊరి ప్రజలకుఉపయోగకరంగా ఉండడం కోసం ఎకరం భూమిని బస్టాండ్ కొరకు దానంగా ఇచ్చారు. 10 గుంటల భూమి మాత్రమేమిగిలింది. మిగిలిన భూమిని సదరు యజమాని శంకరయ్యకు ఇవ్వకుం డా, అమ్రాబాద్‌లో గతంలో తహసీల్దార్లుగా పనిచేసిన 1.పౌల్, 2.కృష్ణయ్యలు లంచం, తీసుకొని ఎటువంటి డాక్యుమెంట్స్, లేని పల్కపల్లి అలీ అను వ్యక్తి పేరు మీద 0.5 గుంటల భూమిని బదలాయింపు చేశారు. బాధితుల నుండి వచ్చినసాక్షాలను పరిశీలించిన గౌరవ కోర్టు వీరి ముగ్గురి పైన క్రిమినల్ కేసు నమోదుచేయమనిఉత్తర్వులుఇచ్చింది.



# బెల్ట్ షాప్‌లను నియంత్రించాలి

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)–జనవరి 04:**

డివిజన్ కేంద్రంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన బెల్ట్ షాప్‌లోను నియంత్రించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంద జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. తోరూర్ ఎక్సైజ్ ఇన్చార్జి సిఐ ప్రవీణ్‌కు శనివారం తొర్రూర్‌లో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్ షాపుల పేరుతో గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తూ కుటుంబాలను ఆర్థికంగా దివాలా దీవిస్తున్నారని అన్నారు. యువతరం తమ బాధ్యతను మరిచి తాగుబోతులుగా జులాయిలుగా నేరగాళ్లుగా మారటానికి విచ్చలవిడి మద్యం లభ్యమవటమే కారణమని అన్నారు. బెల్ట్ షాపుల్లో అధిక ధరకు మధ్యాహ్నం విక్రయిస్తూ ఎమ్మార్పీ రేట్లు కంటే ఎక్కువగా అమ్మకాలు జరుపుతుంటే ఎక్సైజ్ అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. అనేక బెల్ట్ షాపులలో కల్తీ మద్యం వస్తుందని అది సేవించిన వారి ఆరోగ్యాలు తొందరగా దెబ్బతింటున్నాయని ఆవేదనతో అన్నారు. బెల్ట్ షాపుల యజమానులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఉంటే ఎక్సైజ్ శాఖ అధికారులు కఠినంగా వ్యవహరించాలని రవి డిమాండ్ చేశారు. గ్రామాలలో బెల్ట్ షాపులు మూసివేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతను చేస్తామని ఆయన హెచ్చరించారు.సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పందా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ వైన్ షాపుల యజమానులు బెల్ట్ షాపుల నిర్వాహకులు బెదిరింపులకు పాల్పడుతూ ఆరోపించారు. గ్రామాలలో ఏరులై పారుతున్న గుడుంబాను నియంత్రించాలని ఆయన కోరారు. ఎక్సైజ్ ఇన్చార్జి సీఐ ప్రవీణ్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ నాయకులు ఊడుగుల రాములు చింతా నవీన్ తోపాటు బాలు రవీందర్ రాజు వెంకన్న శ్రీను, యాకయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# ప్రభుత్వ పారశాలలో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

అదేవిధంగా నాణ్యతమైన భోజనము అందించే విధంగా పనిచేయాలని మరియు విద్యార్థులకు మీరు ఉండే ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల విద్యాధికారి జీవన్ కుమార్ ఉపాధ్యాయులు అచ్చంపేట పట్టణం మున్సిపాల్ చైర్మన్ గర్లపాటి శ్రీనివాసులు రెండో వార్డు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 4**



అచ్చంపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయక నిధి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అందులో భాగంగా కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ 250 మంది లబ్ధిదారులకు అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయక నిధి 137 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వం అనగా ఇందిరమ్మ రాజ్యము కావున ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడానికి అదేవిధంగా వారికి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవడానికి ఈ ప్రభుత్వము ముందుండి పనిచేస్తుందని తెలియజేశారు అదే విధంగా ఎన్నికల సమయంలో చెప్పిన విధంగానే అన్ని పథకాలు అమలు చేస్తామని తెలియజేశారు అదేవిధంగా మహిళలపై ప్రత్యేక శ్రద్ధతో ఇల్లు మరియు ఇళ్ల స్థలాలు లేని వారిని గుర్తించి వారి పైన ఇల్లు మరి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడానికి కసరత్తు జరుగుతుందని ఇప్పటికే అన్ని గ్రామాలలో మరియు పట్టణాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పూర్తి అయ్యాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ లో మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# యు.డబ్ల్యూ.హెచ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు

## సుమారు 15 మంది మహిళలకు క్యాన్సర్ స్కానింగ్ టెస్టులు.

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 04:**

మహిళలకు గర్భసంచి, రొమ్ము క్యాన్సర్ తో పాటు శరీరంలోని ఇతర అవయవాల్లో వచ్చే క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి, వాటి నివారణకు చర్యలు చేపట్టేందుకు, యు.డబ్ల్యూ.హెచ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లాల్ బజార్ లోని హెూలీ ఫ్యామిలీ హైస్కూల్లో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారు నిర్వహించిన అవగాహన సదస్సు కు, గ్రేస్, ఫెర్నాన్ డేజ్ ఆస్పత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిపి మధుకర్ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల్లో నివసించే మహిళలకు ఉచితంగా నిపుణులైన డాక్టర్లు సంబంధిత పరికరాల ద్వారా పరిశీలించి పరీక్షలు జరిపి, వారికి ఉన్న ఆరోగ్య వివరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, ఫెర్నాడ్ డెజ్ ఫౌండేషన్, యు.డబ్ల్యూ.హెచ్ నుంచి మహేశ్వరి, రవళి, జీవన్, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ( ఎస్.టి.యు ) స్టేట్ సెక్రటరీ షద్రక్, లెస్లీ, భవాని, శ్యాంసన్ సూర్యకాంత్, సంతోష్, తదితరులు పాల్గొనడం జరిగింది.




# అచ్చంపేట పట్టణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 4**

అచ్చంపేట పట్టణం లోని మునిసిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి పలు వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కాల్ లో ఉన్నటువంటి సిసి రోడ్ల నిర్మాణం కొరకు 40 లక్షల వ్యయంతో చేపట్టే పనులకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేయడం జరిగినది. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ప్రజా ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వ హాయంలో పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చేపడతామని తెలియజేశారు ఆయా ప్రాంతంలో ఉన్న పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయాలని మున్సిపాలి అధికారులకు సూచించడం జరిగినది. అచ్చంపేట పట్టణంలో ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగినది. అదేవిధంగా పట్టణంలో ఉన్న వివిధ కాలంలో ఉన్న డ్రైనేజీ సమస్యలను కూడా అతి త్వరలోనే పనులు చేపట్టి సమస్య లేకుండా చేస్తామని తెలియజేస్తూ ఎక్కడైనా డ్రైనేజీ సమస్య ఉంటే వాటిని గుర్తించి సమస్య లేకుండా చేయాలని మున్సిపాలి అధికారులకు సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కౌన్సిలర్ గౌరీ శంకర్,ఆకుల వెంకటేష్,బాబా,శివ,సుంకరి నిర్మల బాలరాజు, రాఘవులు, కోఆప్షన్ నెంబర్ షామీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీరే శ్రీనివాసులు తదితరులు పాల్గొనడం జరిగినది.

# ఘనంగా శ్రీసీతారామచంద్ర స్వాములవారి లక్ష తులసి అర్చన



## హాజరైన బండి రమేష్

**ఫోకస్ న్యూస్, బాలనగర్ కంటోన్మెంట్ జనవరి 04:**

భరత్ నగర్ లోని శ్రీ హరిహరపుత్ర దేవాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వాములవారి లక్ష తులసి అర్చన కార్యక్రమం విశేషంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్ హాజరై స్వామివారికి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. బండి రమేష్ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... దేవులని పూజిస్తే ఎంతో ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు

## ఎవరు ఆందోళన చెందవద్దు : బండి రమేష్

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ జనవరి 04:**

అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ లు వచ్చే విధంగా చూస్తామని, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ బండి రమేష్ అన్నారు. శనివారం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో ఇందిరమ్మ ఇళ్ల కోసం అధికారులు చేస్తున్న సర్వే తీరును, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్ యాదవ్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి నల్లోల్ల రాజేందర్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బండి రమేష్ పరిశీలించారు. ఓల్డ్ బోయిన్ పల్లి లోని, అబ్రహార్ నగర్ లో ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి సర్వే జరుగుతున్న తీరుపై స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... అర్హులైన వారిని ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని ఎవరు ఆందోళనకు గురి కావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, సతీష్ రెడ్డి, అస్లాం, అంజాద్, షహేన్షా, గౌస్, మైఖేల్, తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారికి సమర్పించిన వడిబియ్యంతో అన్నదానం

## అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన జంపన ప్రతాప్.

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 04:**





న్యూ బోయిన్ పల్లి చిన్నతోకట్ట లోకి శ్రీ గడీల మైసమ్మ ఆలయంలో ఇటీవల నిర్వహించిన, విగ్రహ ప్రతిష్ఠా సందర్భంగా భక్తులు అమ్మవారికి సమర్పించిన వడి బియ్యంతో ఆలయ కమిటీ నిర్వాహకులు శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ హాజరై ఆలయంలో పూజలు చేసి అన్నదాన కార్యక్రమని ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... అమ్మవారికి వడి బియ్యం భక్తులు సమర్పించి మొక్కులు చెల్లిస్తారని అన్నారు. సమర్పించిన వడిబియ్యంతో బస్తీవాసులు అన్నదానం చేసారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొండల్ యాదవ్, ముకేశ్ యాదవ్, జాజుల క్రాంతి, జై కుమార్, జగదీష్, మధు, రాజు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలి

**- రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ట్రాఫిక్ నిబంధనలు పాటించడమే కాకుండా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా భావించి అరికట్టేందుకు కృషిచేయాలని రాష్ట్ర రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

శనివారం మధ్యాహ్నం రోడ్డు భద్రత మాసోత్సవాల పై హైదారాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించేదని, రోడ్డు భద్రతా పై అత్యంత ప్రాధాన్యత దృష్ట్యా దీనిని రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెల రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని స్కూల్, కళాశాలల్లో ట్రాఫిక్ ట్రాక్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు




భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ మాట్లాడుతూ చాలా మందికి ట్రాఫిక్ రూల్స్ తెలియవని అడ్డదిడ్డంగా వాహనాలు నడపటం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రతిరోజూ ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అందువల్ల ప్రమాదాల నివారణకు ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించటం, ర్యాలీలు ఏర్పాటు చేయటం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కళాశాలకు, పాఠశాలల్లో ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించేందుకు ప్రాంతాల వారీగా లింక్ ఏర్పాటు చేసి అక్కడి ప్రజలు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదం జరిగిన వెంటనే 108 కు సమాచారం ఇవ్వడం, దగ్గరలోని ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించడం పై అవగాహన కల్పించాలని సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు భద్రత మాసొత్సవాలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళికలు చేయడం జరిగిందన్నారు. బ్లాక్ స్పాట్ గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, విద్యాలయాల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిబంధనలు పాటించని వాహన దారుల పై జరిమానాలు వేసేందుకు చర్యలు తీసుకోవాలని పోలీస్, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రతా కమిటీ సమావేశాలు తరచుగా నిర్వహించి ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.

వాహన పరిమితికి మించి ప్రయాణం చేయడం, రాంగ్ రోడ్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించని, ర్యాష్ డ్రైవింగ్ చేసేవాళ్లను గుర్తించి జరిమానాలు విధించాలని ఆదేశించారు.

జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఆర్.టి.ఒ మానస, పంచాయతీ రాజ్ ఈ ఈ మల్లయ్య, రోడ్లు భవనాలు డి. ఈ సీతారామ స్వామి ఎన్.ఐ.సి. ఐ.ఆర్.ఎ.డి. నుండి మురళీ కృష్ణ, డి.యం ఆర్టీసీ తదితరులు పాల్గొన్నారు.




# రైస్ మిల్లర్లు గడువులోపు ధాన్యాన్ని అప్పగించాలి

**-అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

జిల్లాలోని రైస్ మిల్లర్లు 2023 నుంచి 2025 వరకు రబీ, ఖరీఫ్ సీజన్లకు సంబంధించిన ధాన్యాన్ని ప్రభుత్వానికి నిర్దేశించిన సమయంలోగా అప్పగించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో ఏర్పాటుచేసిన రైస్ మిల్లర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన సిఎంఆర్ ధాన్యాన్ని జనవరి 25 లోపు పూర్తి చేయాలని కోరారు. రైస్ మిల్లర్లకు గడువు ఇచ్చినప్పటికీ కొందరు మొండికి పడుతూ ధాన్యం అప్పగించడంలో తాత్సారం చేస్తున్నారని అలాంటి వారి ధాన్యాన్ని ఇతర మిల్లర్లకు షిఫ్టింగ్ చేసి న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, సివిల్ సప్లై డిఎం వైపి రమేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తేనేటి శేఖర్ రెడ్డి, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేష్ గౌడ్ మృతికి ఎమ్మెల్యే సంతాపం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి పట్టణానికి చెందిన బాదగొని వెంకటేష్ గౌడ్ అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి సంతాపం వ్యక్తం చేశారు.



# పంచాయితీ రాజ్ ఉద్యోగులు నూతన ఉత్సాహంతో పని చేయాలి

**-క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

జిల్లాలోని పంచాయతీరాజ్ ఉద్యోగులు ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రజలకు నూతనోత్సాహంగా సేవలందించాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తిరుమల హిల్స్ లోని తన నివాసంలో పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈఓ యాదయ్య, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్ రెడ్డి, పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గట్టుమీద భాను ప్రసాద్, కార్యదర్శి రషీద్ ఇతర ఉద్యోగ సంఘాల నేతలు ఆయనకు పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీకాంత్ రెడ్డి నాగేశ్వర్ రెడ్డి విజయలక్ష్మి శ్రీనివాసరావు సుజాత శ్రీకాంత్ సతీష్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యను పరిష్కరిస్తాం!



**- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 4

సర్వ శిక్ష అభ్యాంలో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు, మరియు సిబ్బంది యొక్క సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు అచ్చంపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలపై అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు కలిసి వినతి పత్రం అందజేయడం జరిగినది. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్యలు విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసిన సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పరిధిలో ఉన్న అంశాలపై ఆలోచించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు ఈ సందర్భంగా ఉద్యోగులు తమ దీర్ఘకాలికంగా సర్వ శిక్ష అభియాన్ లో ఒప్పంద ఉద్యోగులుగా పనిచేస్తున్నామని తమకు వేతనాలు పెంచడంతోపాటు రెగ్యులరేషన్ చేయాలని ఆరోగ్య బీమా మరియు ఇతర బెనిఫిట్స్ కల్పించాలని కోరారు ఈ మేరకు ఎమ్మెల్యే ఉద్యోగస్తుల సమస్యలను తప్పనిసరిగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులు మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల శశివర్ధన్ రెడ్డికి రావుల ఘన నివాళులు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర రెడ్డి సోదరులు ఆల శశివర్ధన్ రెడ్డి ప్రథమ వర్ధంతికి వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. శనివారం భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామంలో నిర్వహించిన ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి రావుల చంద్రశేఖర రెడ్డి హాజరై శశివర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ కొత్తకోట మాజీ జెడ్పిటిసి విశ్వేశ్వర్ కొత్తకోట మాజీ ఎంపీపీ మౌనిక మల్లేష్ కొత్తకోట మాజీ సర్పంచ్ చెన్నకేశవరెడ్డి నాయకులు ప్రశాంత్ ప్రేమ దానం బాలయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.